# ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం పటిష్టంగా అమలు

- జిల్లాలోని 1,08,680 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులకు సూచన



**నెల్లూరు కలెక్టరేట్, జులై 25, ప్రభాతవార్త** ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం పై సంబంధిత అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వంద శాతం అక్ష్యరాస్యత సాధించాలనే లక్ష్యంలో భాగంగా మొదటగా కోవూరు నియోజకవర్గం లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 19,178 మంది వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా తీర్చిదిద్దామన్నారు. 2025-26 సంవత్సరానికి జిల్లాలో 1,08,680 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి బోధనా తరగతులు నిర్వహించాలని తెలిపారు. 2029 నాటికి రాష్ట్రంలో 100% శాతం వయోజన ప్రాథమిక అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో అక్షర ఆంధ్ర అనే ప్రత్యేక అక్షరాస్యత కార్యక్రమం రూపొందించారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 15 నుండి 59 సంవత్సరాల వయసుగల మహిళలు, పురుషులు, కూలీలు, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీలకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యులకు స్వచ్ఛందంగా బోధించేందుకు ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇప్పటికే రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఆగస్టు 7న అక్షరాస్యత కేంద్రాలు ప్రారంభమై ఫిబ్రవరి 2026న బోధనా తరగతులు ముగుస్తాయని, మార్చి 2026న అక్షరాస్యత పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో వయోజన విద్యాశాఖ నోడల్ అధికారి యం. మస్తాన్ రెడ్డి, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, మెప్మా పిడి లీలారాణి , డ్వామా పిడి గంగా భవాని, డిఈఓ బాలాజీ రావు, ఐసిడిఎస్ పిడి హేమా సుజన్, కోవూరు నియోజకవర్గ మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## "ఆటో ప్రాపర్టీ టాక్స్ మ్యుటేషన్" విధానంపై అవగాహన కల్పించండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, జులై 25 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలు సంయుక్తంగా చేపట్టిన నూతన మార్గదర్శకాలలో "ఆటో ప్రాపర్టీ టాక్స్ మ్యుటేషన్" విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి, పన్నుల చెల్లింపు ప్రక్రియను సరళీకృతం చేయాలని రెవెన్యూ విభాగం అధికారులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. ఆటో ప్రాపర్టీ టాక్స్ మ్యుటేషన్ విధానంపై రెవెన్యూ విభాగం అధికారులు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు శిక్షణ తరగతులను కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. శిక్షణలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, జిల్లా రిజిస్ట్రార్ బాల ఆంజనేయులు, సబ్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఆస్తి రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే ఆస్తికి సంబంధించిన అసెస్మెంట్ నెంబర్ బదలాయింపుదారులకు టైటిల్ ట్రాన్స్ఫర్ జరిగేలా నూతన విధానం ద్వారా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలిపారు. నూతన విధానం ద్వారా టైటిల్ ట్రాన్స్ఫర్ కోసం ప్రజలు మున్సిపల్ కార్యాలయాలు, సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆస్తి రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే యజమాని పేరు మున్సిపల్ రికార్డులలో ఆటోమేటిగ్గా మార్పు జరుగుతుందని కమిషనర్, జిల్లా రిజిస్ట్రార్ లు తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సబ్ రిజిస్ట్రార్ లు సుమలత, భానుమతి, ప్రవీణ, సింహాద్రి, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వార్డ్ సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- మహిళ స్టేషన్ డీఎస్పీ సిహెచ్ రామారావు




**నెల్లూరు క్రైమ్, జూలై 25, ప్రభాతవార్త :** విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్ సవాళ్లను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొనేందుకు మహిళా సంరక్షణ చట్టాలు, మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్ వంటి ప్రత్యేక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సిహెచ్ రామారావు పేర్కొన్నారు. ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ఈరోజు నెల్లూరు శుక్రవారం స్థానిక మాగుంట లేఅవుట్ లోనీ ఓవెల్ జూనియర్ కాలేజీ నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వసమాజంలో మహిళలు, యువతులు, విద్యార్థినీలు ఎదుర్కొంటున్న భౌతిక, లైంగిక దాడులు విషయంలో రక్షణ కల్పించే ఫోక్సో యాక్ట్ , శక్తి యాప్, డయల్ 112 అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు బాల బాలికల సంరక్షణే ధ్యేయంగా పోలీసు శాఖ పనిచేస్తుందని, ఎవరైనా మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా, అగౌరవంగా, అమర్యాదగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ సీఐలు టీ.వీ.సుబ్బారావు, సి.హెచ్. కృష్ణారెడ్డి, ఎహెచ్‌టియు ఏఎస్ఐ వై. శ్రీహరి, డీ.సతీష్, శక్తి టీం ఇంచార్జ్ ఏఎస్ఐ, వై.వి. రమణయ్య, ఓవెల్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ ఆర్.వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కుటుంబాలు దత్తత తీసుకున్న యువకుడికి ఘన సన్మానం



**మనుబోలు జులై 25 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బంగారు భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మనుబోలు మండల కట్టుపల్లి గ్రామానికి చెందిన టిడిపి యువనేత యంత్రవల్లి మహేంద్ర ఐదుకుటుంబాలు దత్తత తీసుకోవడంతో వెంకటాచలం మండలం ఎంపిడిఒ కార్యాలయంలో శాలువా పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. పలువురు ఆయనను అభినందించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, పి రామకృష్ణయ్య, మనుబోలు ఎంపిడిఒ జలజాక్షి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



**బుచ్చి జులై 25 ప్రభాతవార్త** మండలంలోని నాగ మాంబాపురం సచివాలయంలో ఐదేళ్ళపాటు విధులు నిర్వహించి ఇతర మండలాలకు బదలీపై వెళుతున్న సచివాలయ సిబ్బందిని అదే గ్రామంలోని నాయకులు వారి సేవలను కొనియాడుతు శుక్రవారం ఘనంగా సన్మానించారు. పంచాయితీ కార్యదర్శి సిందూర సహకారంతో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అద్యక్షులు బంటేరు గిరి యాదవ్ మాట్లాడుతు ఎక్కడ పనిచేసిన అక్కడ ప్రజలకు సంపూర్ణ సేవలు అందించింది. వాళ్ళ మనన్నలు పొందాలన్నారు. ఉద్యోగరిత్యా బదలీపై వెళ్లడం సర్వసాధారణమని అన్నారు. సర్పంచ్ వెంకటరమణమ్మ, ఉపసర్పంచ్ సందాని, ఉపాధ్యాక్షులు వెంకటరమణయ్య, వైసిపినాయకులు శ్రీహరి, విఆర్ఒ అక్రమ్ తదితరులు పాల్గోన్నారు. కొత్తగా నాగమాంబపురంకి వచ్చిన వారిని కూడా ఘనంగా సన్మానించారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జులై 25, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 6799 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 28.222 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350ఎన్ఎఫ్‌సికి 320, పెన్నా డెల్టాకు 1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 91.068 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# పదవులకోసం కాదు ప్రజలకోసం పోరాడే వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

## ఎమ్మెల్యే పై ప్రశంసల వర్షం కురిపించిన మంత్రి



**నెల్లూరు రూరల్, జూలై 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మొట్టమొదటిగా పూర్తిచేసిన నియోజకవర్గం నెల్లూరు రూరల్ నియోజకవర్గం నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువ నాయకుడు నారా లోకేష్‌కి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అంటే చాలా ఇష్టం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐపిఆర్ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గ పరిధిలోని 17వ డివిజన్, వడ్డిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, 85 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పను లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐ పి.ఆర్. శాఖా మంత్రి కొలుసు పార్థసారధి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్‌లు శంకుస్థాపన చేసారు. సంవత్సర కాలంలో రాష్ట్రంలో 268 కోట్ల రూపాయలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసిన ఒకేఒక్క శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐపి. ఆర్. శాఖామంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ప్రజలకు సేవచేయాలన్న తాపత్రయం ఉన్న వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ మరియు ఐ పి.ఆర్. శాఖామాత్యులు కొలుసు పార్థసారధి. కార్యకర్తల కష్టంతోనే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రంలోనే మొదటి స్థానం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో 17వ డివిజన్ అభివృద్ధికి 3 కోట్ల 60 లక్షల నిధులు కేటాయించామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం ఒక వైపు.. స్వర్ణాంధ్ర అభివృద్ధి మరోవైపు

## కూటమి ప్రభుత్వ లక్ష్యం





**వింజమూరు, జులై 25, ప్రభాతవార్త** ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో సైతం అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు పంచాయతీ పరిధిలో యాదవ బజార్ నందు శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తో కలిసి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మీడియాతో మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే సురేష్ కృషి చేస్తున్నారని ఆయన పనితీరును కొనియాడారు. ప్రజలందరి ఆశీస్సులతో తమ ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రజలందరూ తమ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలను కూడా సరి చేసి అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఖజానా ఖాళీ చేస లక్షల రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లిందన్నారు. అయితే అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నేతృత్వంలో గత సంవత్సర కాలంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తుందన్నారు. అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలిని తీరుస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. ఉచితంగా దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాలకు జమ చేసి ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకున్నట్లు చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. వింజమూరులో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులను పక్కదారి పట్టించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో పాటు అమరావతి నిర్మాణం పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తుందని ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి గడపకు వెళ్తే ప్రజలందరూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కూటమి పాలన చూసి సహించని వైఎస్సార్‌సీపీ రాష్ట్రంలో అనేక విధాలుగా ప్రజలను గందరగోళంలోకి నెట్టుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీచైర్మన్ పొన్నుబోయిన చెంచాలబాబుయాదవ్, వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశులు యాదవ్, గణపం సుదర్శన్‌రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్, ముంతా శ్రీనివాసులు యాదవ్, చీకుర్తి రవీంద్రబాబు, సీహెచ్ బయన్న, వెంకట కృష్ణారెడ్డి, మధు మోహన్‌రెడ్డి, పోలినేని చంద్రబాబు నాయుడు, కోనల వెంకటేశ్వర్లు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, గాలి రామ్మోహన్‌నాయుడు, ఏగినేని శ్రీనివాసులునాయుడు, కటకం ప్రసన్న కుమార్, బొజ్జ నరసింహులు, నల్లిపోగు నరసింహులు, మట్ల నాగయ్య, దాసరి అశోక్, పోలినేని రమేష్, ఆంధ్ర బాల గురవారెడ్డి, గొడుగులూరి మాలకొండ రాయుడు, సందిరెడ్డి నాగేశ్వరరావు, యారవ కృష్ణయ్య, స్థానిక సర్పంచ్ నల్లగొండ సృజన, బీజేపీ నాయకులు దేగా మధు యాదవ్, జనసేన నాయకులు బండారు సత్యనారాయణ, చాట్ల కృష్ణారెడ్డి, చాట్ల రమణారెడ్డి, బొల్లినేని వెంకట రామారావు, కే.కొండలరావు, దొరస్వామి నాయుడు, పాముల సుబ్బరాయుడు యాదవ్, రావిల్ల నాగేంద్ర కామేపల్లి వెంకటరత్నం, వెంకట నారాయణ, అధికారులు కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్, ఈ.నారాయణరెడ్డి, తహశీల్దార్ హమీద్, హౌసింగ్ ఏఈ పిరాన్, కలిగిరి సీఐ వెంకట నారాయణ, వింజమూరు, ఎస్సై వీర ప్రతాప్, కలిగిరి ఎస్సై ఉమా శంకర్, పంచాయతీ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వరుస కేసులతో మాజీ మంత్రులు ఉక్కిరిబిక్కిరి

## మాజీ మంత్రి అనిల్ కు బిగుసుకుంటున్న కేసుల ఉచ్చు

**నెల్లూరు క్రైమ్, జూలై 25, ప్రభాతవార్త** జిల్లాలో వరుస కేసులతో వైసిపి నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పటికే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పలుకేసుల్లో ముద్దాయిగా ఉంటూ రెండు నెలల పైబడి జిల్లా కేంద్ర కారాగారంలో ఉన్నారు. కాకుటూరు భూకంబకోణం, మద్యం కేసులు, కనుపూరు చెరువులో మట్టి తరలింపు, రుస్తుం మైన్స్‌లో అక్రమ తరలింపు, గిరిజనులను బెదిరించడం వంటి పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. దానికి రెండు కేసుల్లో బెల్ రూపంలో పోరాట లభించినప్పటికీ మిగతా కేసులు పెండింగ్లో ఉండడంతో ఆయన కారాగారంలోని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక జిల్లాకు చెందిన మరో మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అభ్యంతరకర పదజాలం ఉపయోగించారని ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు కోవూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో శుక్రవారం ఆయన రూరల్ డిఎస్పి కార్యాలయానికి చేరుకుని పోలీస్ అధికారుల విచారణ ఎదుర్కొన్నారు. రాజకీయాల్లో పరస్పర విమర్శలు అనేవి సాధారణమని, ఇటువంటి వాటిపై కేసులు పెట్టుకుంటూ పోతే జైలు సరిపోవు అంటూ ప్రసన్న ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం గమనార్హం. ఇదే కేసులో మరో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కు కూడా విచారణకు శనివారం హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు పంపిం చారు. మరికొందరు వైసిపి నేతలకు కూడా ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నోటీసులు అందజేశారు. మరోవైపు రుస్తుం మైన్ నుండి ఖనిజాన్ని అక్రమంగా తరలించిన కేసులో అనిల్ కుమార్ అనుచరుడు బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసుల అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. మాజీ మంత్రి అనిల్ ప్రోత్బలంతోనే తాను క్వార్జ్ తరలింపు చేపట్టానని బిరదవోలు పోలీసుల ముందు వాంగ్మూలం ఇచ్చినట్లు సమాచారం. దీంతో ఈ కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ పాత్రపై కూడా పోలీసులు విచారణ జరిపేందుకు సిద్ధమవుతున్నారు. అదేవిధంగా సైదాపురం, రాపూరు, గూడూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న గనుల నుండి ఆయా క్వారీల యజమానులు ఖనిజాన్ని తరలించుకునే విషయం లో వారిని బెదిరించి మామూళ్లు వసూలు చేసేందు కు మాజీ మంత్రి అనిల్, బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి మరికొందరు వారి అనుచరులు పాల్పడినట్లు పోలీసులు విచారణలో శ్రీకాంత్ రెడ్డి ఈ మేరకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. మాజీ మంత్రికి సంబంధించి కొత్తగా మరో విషయం వెలుగు చూడడంతో ఈ కేసు పై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ఈ రెండు కేసులు విషయంలోనూ త్వరలో మాజీ మంత్రిని విచారించే అవకాశాలు ఉన్నాయని జిల్లాలో వార్తలు గుప్పుమంటున్నాయి. ఇలా వరుసగా ఒకరి తర్వాత ఒకరు జిల్లాకు చెందిన మాజీ మంత్రులు కేసుల ఉచ్చుకు చిక్కి ఉక్కిరి బిక్కిరి అయ్యే పరిస్థితి నెలకొంది. పైకి ఎంత గాంభీర్యంగా కనిపిస్తున్నప్పటికీ మాజీ మంత్రి కాకాణి ఒక కేసులో ముద్దాయిగా రిమాండ్ కెళ్ళి ప్రస్తుతం పలు కేసులను ఎదుర్కొంటున్న సంగతిని వారికి గుర్తుకు వస్తున్నట్లే భావించాలి. ఇలా వరుసగా జిల్లాలోని అగ్ర వైసీపీ నేతలు అందరూ పోలీసు కేసులు ఎదుర్కొంటు ఉండడంతో కిందిస్థాయి కార్యకర్తల్లో భరోసా నింపే ప్రయత్నం చేయడంలో రాష్ట్ర పార్టీ నాయకత్వం పూర్తిస్థాయి ఆసక్తి కనబరుస్తున్నట్లు లేకపోవడం కార్యకర్తల్లో ఒకింత ఆందోళన ఉందనేది నిర్వివాదాంశం.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు





**ఉలవపాడు, జులై 25, ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 95 శాతానికి పైగా అమలు చేశామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. శుక్రవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో మంత్రి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఎమ్మెల్యేనాగేశ్వరరావుతో కలిసి మంత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సుమా పది లక్షల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో తమ ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రజలందరూ తమ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలను కూడా సరి చేసి అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఖజానా ఖాళీ చేసి లక్షల రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లిందన్నారు. అయితే అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నేతృత్వంలో గత సంవత్సర కాలంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తుందన్నారు. ప్రతి ఇంట్లో కూడా తమ ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం అవుతుందని చెప్పారు. అధికారంలోకి రాగానేగత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన 1,623 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం అన్నదాతలకు చెల్లించిందని అన్నారు. మామిడి, పొగాకు రైతులకుఅండగా నిలిచామన్నారు. ఇది రైతులు పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా మంత్రి చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. ఉచితంగా దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లులు ఖాతాలకు జమ చేసి ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకున్నట్లుచెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లతో తహసిల్దారు సమావేశం



**చేజర్ల జులై 25 ప్రభాతవార్త** చేజర్ల మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో రేషన్ డీలర్లతో చేజర్ల తహసిల్దారు బి.మురళీ శుక్రవారం రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో రేషన్ దారులకు ఒకటి నుండి 15వ తేదిలోపు సరుకులు సక్రమంగా పంపిణి చేయాలని సూచించారు. అలాగే పెండింగ్ ఉన్నటువంటి ఈకెవైసి పూర్తి చేయాలని అన్నారు. 60 సంవత్సరాలు పైబడినటువంటి వారికి రేషన్ సరుకులు ఇంటి కి చేర్పించాలని అన్నారు. రేషన్ సరుకులు పారదర్శకంగా అందేలా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిటి రవి, ఆర్ఐ సతీష్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సీతారామపురం ఎంపిడిఓ సాయి ప్రసాద్



**సీతారామపురం జులై 25 ప్రభాతవార్త** సీతారామపురం మండల నూతన ఎంపిడిఓగా ఎం సాయి ప్రసాద్ శుక్రవారం పదివి బాద్యతలు చేపట్టారు. ఈయన మర్రిపాడు డిప్యూటి ఎంపిడిఓగా పనిచేస్తు పూర్తి అదనపు బాద్యతలతో బదలీపై ఇక్కడికి వచ్చారు. బాద్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయడమే కాక మండల పరిషత్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ



పొదలకూరు, జూలై 25, ప్రభాతవార్త పొదలకూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకుల సిబ్బందికి మూడు రోజుల ప్రకృతి వ్యవసాయం శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండోవ రోజు శుక్రవారం ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించారు. పిఎండిఎస్, ఎటిఎం నిమ్మ పంటలో ఎ గ్రేడ్ పంటల మోడల్స్, ప్రకృతి వణురుల విక్రయ కేంద్ర ఫీల్డ్ సందర్శన ఏడిఏ శివ నాయక్ ఆధ్వర్యంలో విఎఎ, విహెచ్ఎ, ఎఈఓ, ఎంఎఓలు, ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డిపిఎం, ఎన్ఎఫ్ఎ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సందర్శించారు. తోమాయి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వ్యక్రేయ కేంద్రంలో అందరి సిబ్బందికి జీవ ఉత్రే రకాలు ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, సీడ్స్ పెల్ల ట్రైజేషన్ మొదలుగు అంశాలపైన శిక్షణా ఇచ్చారు.

## కామాక్షి తల్లికి ప్రత్యేక పూజలు

**విడవలూరు, జులై 25, ప్రభాతవార్త :** మండల కేంద్రం కామాక్షి నగర్ కాలనీలో వెలసియున్న శ్రీ కామాక్షి తల్లికి శుక్రవారం ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు. అభిషేకం, పాలాభిషేకం, కుంకుమార్చన, పూల అలంకరణ చేయడంతో అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాత్రి భజన భక్త మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం

**నెల్లూరు, జులై 25, ప్రభాతవార్త-వైద్యం** 33/11 కేవీ ఇరుకాలమ్మ సబ్ స్టేషన్‌లోని 11 కేవీ శాంతినగర్ ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా శాంతి నగర్, బట్వాడి పాలెం సెంటర్, రామయ్య బడి వీధి, ఏసీబీ ఆఫీస్ ఏరియా పరిసర ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల విద్యుత్ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేస్తున్నట్లు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలియజేశారు.

## రీ సర్వేకు సమస్యలుంటే తెలపండి






**కోవూరు జులై25 ప్రభాతవార్త :** కోవూరు గ్రామా నికి సంబంధించి భూముల రీ సర్వే కార్యక్రమం పూర్తి కావడం జరిగిందని, దీనిని డీఎల్ఆర్ రిజి స్టర్‌లో నమోదు చేసి వాటిని సచివాలయాల్లో రైతుల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని తహ సీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం భూముల రీ సర్వేకు సంబంధించి రీ సర్వే పూర్తయిన తర్వా త గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు పంచాయతీకి సంబంధించి రీ సర్వే పూర్తి కావడం జరిగిందన్నారు. డీఎల్ఆర్ రిజిస్టర్‌లో రైతులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని అర్జీ రూపంలో ఈ గ్రామ సభలో ఇస్తే వాటిని నిశితంగా పరిశీలించి అర్హులైన వారికి తగు పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధు సూదన్‌రావు, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ విజయ, పార్టీ సీనియర్ నాయకులు అశోక్ కుమార్, మధుసూదన్‌రావు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు





కోవూరు జూలై25 ప్రభాతవార్త : కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో శ్రావణ మాసంలో వచ్చే తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా స్థానిక గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఆలయ అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు



**మనుబోలు జులై 25 ప్రభాతవార్త** మనుబోలులోని విష్ణు దేవాలయంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా ప్రత్యేకంగా పూజలను నిర్వహించారు. శ్రావణ శుక్రవారం అర్చకులు హనుమాచార్యులు తెల్లవారు జామునే శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీ చెన్నకేశవ స్వామికి పంచామృత అభిషేకాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సాయింత్రం అమ్మవారిని ప్రత్యేకంగా మహాలక్ష్మి అమ్మవారిగా అలంకరించి పల్లకీలో కొలువు తీర్చారు. అనంతరం సాంప్రదాయ బద్ధంగా వేద మంత్రాలతో సామూహికంగా మహిళల చేత కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గోని పూజలు నిర్వహించారు. మొక్కులను తీర్చకున్నారు.

## నిమ్మలో అధిక దిగుబడులపై రైతులకు అవగాహన



**సైదాపురం, జులై 25, ప్రభాతవార్త** మండల పరిధిలోని మర్లపూడి గ్రామంలో తిరుపతి ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం షెడ్యూల్ క్యాస్ట్ 2025 -2026లో భాగంగా అఖిల భారత సమన్వయ ఫల పరిశోధన స్థానం డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంకి చెందిన శాస్త్రవేత్తలు శుక్రవారం నిమ్మరైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త టి.తనూజ శివరాం నిమ్మలో అధిక దిగుబడులకు సంబంధించి రైతులు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే కొమ్మ కత్తిరింపులకు, పూత నియంత్రణకు అవసరమైన పురుగుల మందులను అందజేశారు. అలాగే పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.మధుమతి మాట్లాడుతూ వైఎస్సార్‌హెచ్‌యు అంతర్జాల మాధ్యమం ద్వారా ఎస్సీ రైతుల లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అందించిన పనిముట్లు, హార్మోనులు, తెగుళ్ళు, పురుగు మందులు, జీవన ఎరువులను నిమ్మ పంటలపై పిచికారి చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎం.కవిత, ఎల్.రంజిత్, కే.భానుమూర్తి, ఉద్యాన అధికారి ఆనంద్, మండల వ్యవసాయ అధికారిణి హైమావతి, హార్టికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలను జనాల్లోకి తీసుకెళ్తాం

**- సూపర్ సిక్స్ పథకాలకు తూట్లు**

**- నాన్న పై తప్పుడు కేసులు బనాయింపు - కాకాణి పూజిత**



**ముత్తుకూరు, జులై 25, ప్రభాతవార్త** అబద్ధపు మాటలతో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావడం జరిగిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత అన్నారు. శుక్రవారం ముత్తుకూరు వైసిపి పార్టీ కార్యాలయంలో బాబు షూరిటీ మోసం గ్యారింటీ అనే విషయం పై కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు, నాయకులపైన తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. ఏ ఒక్క కేసు కూడా నిరూపణ చేయగలరా అని కూటమి నాయకులను ప్రశ్నించి, బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. నాన్న కడిగిన ఆణిముత్యంలాగా వస్తారని సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల అండదండలు ఎల్లవేళలా చూపుతారన్నారు. ఏ వైసిపి కార్యకర్తలు అధైర్య పడకుండా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు, వాగ్దానాలు నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఆ పథకాలు ప్రజలు అందే విధంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. జిల్లాలో వైసిపి నాయకులపైన కక్ష్య సాధింపుల చర్యలు చేస్తున్నారన్నారు. ఈ రోజు హేళన చేస్తున్న కూటమి నాయకులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు అని చెప్పున్నారే తప్పా ఆచరణలో తీసుకురాలేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ కార్యకర్తపై కక్ష్య సాధింపు చర్యలు చేపట్టినా వారికి అండగా ఉంటామని, వారి కోసం నేను జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు. దేవుడు దయతో నాన్న బయటికి వస్తారని ఎవరూ కూడా అధైర్య పడొద్దని దైర్యంగా ఉండాలని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, ఎంపిపి గండవరం సుగుణ, జడ్పిటిసి బండెల వెంకటసుబ్బయ్య, మండల కోఆప్షన్ సభ్యులు జమీర్, దువ్వూరు తేజా రెడ్డి, అశోక్ రెడ్డి, కట్టా సుబ్రమణ్యం, అగ్ని, ఎంపిటిసి సభ్యులు నవీద్ భాష, రాగాల శ్రీకాంత్, చింతాల రమణయ్య, సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి, పాముల శ్రీనివాసులు, రిషిద్, సర్పంచులు కృష్ణవేణి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్‌లో రాష్ట్ర క్రీడాకారుడుగా ఎదిగిన కుషల్ కుమార్



**తోటపల్లిగూడూరు, జులై 25, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న మహాలక్ష్మీపురం గ్రామానికి చెందిన తేలిమేటి కుషాల్ అను విద్యార్ధి టేబుల్ టెన్నిస్‌లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అవడం జరిగింది. ఈ విద్యార్ధి మహాలక్ష్మీపురంలోని ఓ పేద కుటుంబంలో జన్మించాడు. తల్లిదండ్రులు ఆ విద్యార్థిని ఏడో తరగతిలో మర్రిపాడు మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో చేర్పించారు. ఆ విద్యార్థి చదువులో భాగా రాణిస్తూ అలాగే క్రీడలలో కూడా ప్రతిభ కనపరుస్తూ ఉండడంతో స్కూల్ ఉపాధ్యాయులు ఆ విద్యార్ధి టేబుల్ టెన్నిస్ జిల్లా స్థాయిలో ఆడించటం జరిగింది. ఈ విద్యార్థితో పాటు రాష్ట్రంలోని అన్ని నవోదయ కళాశాలలోని విద్యార్ధిన, విద్యార్థులకు కడప జిల్లాలో ఉన్న నవోదయ స్కూల్లో ఈ టేబుల్ టెన్నిస్ కాంపిటేషన్ పెట్టడం జరిగింది. ఈ అండర్-14 టేబుల్ టెన్నిస్ కాంపిటేషన్లో మహాలక్ష్మీపురం గ్రామానికి చెందిన తేలిమేటి కుషాల్ రాష్ట్ర స్థాయి కాంపిటేషన్‌కు సెలెక్ట్ అవడంపై వారి తల్లిదండ్రులే కాకుండా గ్రామంలోని చుట్టు పక్కల ఉన్న పిల్లలు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏదీ ఏమైనా స్కూళ్లలో ఇలాంటి క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించి చదువుతో పాటుగా క్రీడలలో కూడా రాణించే విధంగా పిల్లలను తీర్చదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులపైనే కాకుండా తల్లి దండ్రులపై కూడా ఉండాలని ఇలాంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని మహాలక్ష్మీపురం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ కలుగోలమ్మ తల్లి చీరలు వేలం

**కావలి రూరల్, జులై 25, ప్రభాతవార్త :** కావలి గ్రామ దేవత శ్రీ కలుగోళ శాంబావి అమ్మవారికి అ్నలకరించిన 36 చీరలు ఆలయ ఆవరణలో దేవదాయశాఖ అధికారులు కలుగోలమ్మ తల్లి దేవస్థానం ఈ.ఓ ఏ.రాధాక్రిష్ణ, పర్యావేక్షణాదికారిగా కోవూరు గ్రూప్ ఈ.ఓ సిహెచ్.క్రిష్ణప్రసాద్ పర్యవేక్షణలో శుక్రవారం మొత్తం 35 చీరలు కు బహిరంగంగా వేలం పాట నిర్వహించడం జరిగింది భక్తులు 23600 రూపాయలకు సొంతంచేసుకోవడం జరిగింది ఈవిధంగానే ప్రేతినెల 4వ శుక్రవారం అమ్మవారికి అ్నలకరించిన చీరలు వేలంపాట నిర్వహించడంజరుతుందని ఆలయ ఈఓ ఎ.రాధాకృష్ణ తెలియజేశారు

## కళాశాలలో ఎయిడ్స్‌పై క్విజ్ పోటీలు



**చేజర్ల జులై 25 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్‌వారి ఆద్వర్యంలో ఎయిడ్స్‌పై విద్యార్దులకు శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీలలో మొదటి, ద్వితీయ స్దానం దక్కించుకున్న విద్యార్దులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిఫల్ లక్ష్మీ జ్ఞానేశ్వరీ, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యయే ఉజ్వల భవిష్యత్



**కావలి, రూరల్, జులై25, ప్రభాతవార్త:** విద్యయే ఉజ్వల భవిష్యత్ అని చిన్నారులను బాగా చదివించాలని డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ పూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం మాలకొండారెడ్డి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ సుభాషిణిలు తెలియజేశారు. డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆద్వర్యంలో కావలి సంకులవారి తోటలోని అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం జరిగిన ఓకార్యక్రమంలో చిన్నారులకు విద్యా సామగ్రిని పంపిణీచేశారు. కిషోర బాలికలకు బాల్య వివాహాలు, గుడ్‌టచ్, బాడ్‌టచ్‌ల గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు రాజ్యలక్ష్మి, పద్మావతి, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## కీటక జనిత, సీజనల్ వ్యాధులపై అవగాహన



**కావలి, రూరల్, జులై25, ప్రభాతవార్త:** డెంగ్యు మాసోత్సవాలలో భాగంగ శుక్రవారం కావలి వెంగళ్‌రావు నగర్‌లోని ఆరోగ్యకేంద్ర పరిధిలోని ముసునూరు హైస్కూల్‌లో నెల్లూరు జిల్లా మలేరియ అదికారిణి ఇహుస్సే నమ్మ పాల్గొని కీటక జనిత వ్యాదులు, సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ఫ్రైడే, డ్రైడే ఆవశ్యకత, వెక్టార్ కంట్రోల్‌దోమల లోని రకాలు వాటిద్వార వచ్చే వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియ, చికెన్‌గున్యా, బోదకాలు వంటి వ్యాదులగురించి అవగాహన కల్గించి నివారణ మార్గాల గురించి తెలిపారు. నీటి నిల్వలు ఎక్కువగ వున్నం దునదోమలు వృద్ధిచెంది జ్వరాలు సోకే అవకాశం ఉన్నందునలార్వసర్వే కచ్చితంగ నాణ్యతతో చేయాలని తెలిపారు. అనంతరం కావలి కమీషనర్ శ్రావణ్‌కుమార్‌తో వ్యెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్, పారిశుద్య కార్యక్రమాలపై చిర్చించారు. కావలి ఏరియ ఆసుపత్రిలోని సెంటినల్‌సర్వలెన్స్ సెంటర్‌లో జరిగే డెంగ్యూ, ఎలిసా టెస్ట్‌లగురించి సూపరిండెంట్ డాక్టర్ అనూషతో ఆర్ఎంఓ డాక్టర్ ప్రవీ ణ్‌తో చిర్చించారు వైద్యాదికారి మహేష్, సహాయ మలేరియ అదికారి వి నాగార్జునరావు, ఎస్‌యుఓ యు శ్రీలక్ష్మి, నరసయ్య, ఆరోగ్య సహాయకులు రమణయ్య, షఫి, ఎఎన్‌ఎంలు, సిఇఓ ప్రసాద్ ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సర్వేపల్లి కాలువలో మృతదేహం

నెల్లూరు క్రైమ్, జూలై 25, ప్రభాత వార్త : నగరంలోని పూలే బొమ్మ సెంటర్ సమీపంలో సర్వేపల్లి కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం తేలియాడుతుండడాన్ని స్థానికులు గుర్తించి బాలాజీ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పి4 నీడ్స్ సర్వేపై శిక్షణ




**కావలి, రూరల్, జులై25, ప్రభాతవార్త:** కావలి అసెంబ్లి నియోజకవర్గ స్థాయిలో పి4నీడ్స్ సర్వేపై కావలి ఆర్‌డిఓ కార్యాలయ సామావేశ మందిరంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈశిక్షణ కావలి ఆర్‌డిఓ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో ఒకటవ సెషన్స్‌నందు కావలి అర్బన్, రూరల్ మండలానికి నిర్వహించారు. రెండవ సెషన్‌లో బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాలకు శిక్షణ చేపట్టా రు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మున్సి పల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, ఎంపిడిఓ శ్రీదేవి నియో జకవర్గంలోని ఎంపిడిఓలు పంచాయతి కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంటులు వార్డు అడ్మిన్‌లు, వార్డు ఎడ్యు కేషన్, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులు హాజరాయ్యారు,

## ఎంపిడిఓగ గోపిశ్రీనివాస్ భాద్యతల స్వీకరణ



**వరికుంటపాడు, జులై25, ప్రభాతవార్త:** వరికుంటపాడు మండలపరిషత్ అభివృద్ధి అదికారిగ గోపిశ్రీనివాస్ శుక్రవారం భాద్యతలు చేపట్టారు. ఆయన వింజమూరు ఎంపిడిఓ కార్యాలయంలో డిప్యూటి ఎంపిడిఓగ విదులు నిర్వహిస్తు ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు వరికుంట పాడు మండల ఇన్‌చార్జ్ ఎంపిడిఓగ బదిలీపై వచ్చారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు నిత్యంఅందుబాటులో వుం టుప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నాడు. సచివాలయ సిబ్బందిద్వార ప్రజలకు మెరుగైన సేవలు అందిలా సూస్తానన్నారు. ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో మండల అభ్యున్నతికి ప్రణాళికలు రూపొందించి వాటిని పక్కాగ అమలుచేస్తామని తెలిపారు. నూతనంగ భాద్యతలు చేపట్టిన ఎంపిడిఓను కార్యాలయ ఎఓ రాజశేఖర్ సీనియర్ సహాయకులు కొల్లు వెంకటాద్రి పంచాయతి రాజ్ ఎఇ మనోహర్‌లు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

## విద్యార్థులకు స్టడిచైర్స్, పాడ్స్ అందజేత



**వరికుంటపాడు, జులై25, ప్రభాతవార్త:** పదవతరగతి విద్యార్దులకు మెరుగైన వసతులు కల్పించాలన్న సంకల్పంతో తనవంతు సహాయంగ 25వేల రూపాయలతో స్టడిచైర్స్ పాడ్‌లను అందజేశారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి ఉన్నతపాఠశాల విద్యార్దులకు అదేగ్రామనికి చెందిన వల్లూరు శివ తన అమ్మపేరుతో 25వేల రూపాయలు వెచ్చించి స్టడిచైర్స్, ప్యాడ్‌లను శుక్రవారం పాఠశాలలో విద్యార్దులకు పంపిణిచేశారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు విద్యార్దులు ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాదించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాద్యాయులు రావెళ్ళ నాగార్జున, శ్రీహరి, జలీల్‌సుల్తాన్, చినరామయ్య, విద్యార్దిని విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ఢీకోని స్కూటరిస్టుకు తీవ్రగాయాలు



**మనుబోలు జులై 25 ప్రభాతవార్త** మనుబోలు మండల పరిధిలోని బద్దెవోలు క్రాస్‌రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై స్కూటరిస్టు డివైడర్‌ను ఢీకొనడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. సైదాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ శ్రీను అనే వ్యక్తి మోటార్ బైకుపై నెల్లూరు నుండి గూడూరు వైపు వెళుతుండగా మార్గ మధ్యంలో బద్దెవోలు రోడ్డు సమీపంలోని జాతీయ రహదారి వద్ద డివైడర్ని వేగంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలైయ్యాయి. పోలీసులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి అక్రమ రవాణా దారుడు అరెస్ట్



**నెల్లూరు క్రైమ్, జులై 25, ప్రభాతవార్త :** రైళ్లలో అక్రమంగా గంజాయిరవాణా చేస్తున్న వ్యక్తిని నెల్లూరు రైల్వే పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే రైల్వే డిఎస్పి మురళీధర్ ఆదేశాల మేరకు రైల్వే సీఐ సుధాకర్ తన సిబ్బందితో కలిసి రైళ్లలో గంజాయి అక్రమంగా తరలించి వారిపై నిఘా ఉంచుతూ విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నెల్లూరు రైల్వే స్టేషన్‌లో టాటా నగర్ ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ రైల్లో నుండి దిగి అనుమానాస్పదంగా తిరుగుతున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన వెళ్లయ రాజా మనోజ్ కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పాడు. బ్యాగులు తనిఖీ చేయగా ఐదు కిలోల గంజాయి ప్యాకెట్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుని న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు.

## బ్యాటరీలు చోరీ చేసే దొంగలు అరెస్ట్



**నెల్లూరు క్రైమ్, జులై 25, ప్రభాతవార్త:** మున్సిపల్ వాహనాల్లోని బ్యాటరీలను దొంగతనం చేసే ఇద్దరు వ్యక్తులను సంతపేట పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సొంతపేట సీఐ దశరథ రామారావు తెలిపిన సమాచారం మేరకు గత ఫిబ్రవరి నెలలో మున్సిపల్ వాహనాల్లోని బ్యాటరీలను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిస్తున్నట్లు మున్సిపల్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఈ కేసు పై దృష్టి సారించిన సీఐ దశరథ రామా రావు తన సిబ్బందితో కలిసి నిఘా ఉంచారు. క్రమంలో స్థానిక రంగనాయకులపేట ఇసుక డొంక ప్రాంతానికి చెందిన షేక్ షఫీ, శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాలి మండలానికి చెంది ప్రస్తుతం స్టోన్ హౌస్ పేటలో నివాసం ఉంటున్న దాసరి అప్పారావు అనే వ్యక్తులను సంతపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 17 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్సై సుల్తాన్ భాష, హెచ్ సీలు సుబ్బారావు, లావణ్య కుమార్, పీసీలు సురేంద్ర, గోపి, అల్లాబక్షులను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## బాల్య వివాహాలపై అవగాహన



**కొడవలూరు, జులై 25, ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం చంద్రబాబు నగర్ కాలనీలో బాల్య వివాహాలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ భూషణమ్మ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు జిల్లా సంరక్షణ బాలల అధికారి బి.సురేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు అంగన్వాడీలో ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి సమయపాలన పాటించాలన్నారు. అలాగే బాల్యవివాహాలు చేసుకోవడం వలన జరిగే నష్టాల గురించి పలు సూచనలు సలహాలు అందించారు. అదేవిధంగా డ్రాప్ అవుట్ పిల్లలు, ఆధార్ కార్డు లేని వారు సమస్యలను అడిగి తెలుసుకుని వివరించారు. అంతకుముందు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెంచు రామయ్య, ఉపాధ్యాయులు కేథరిన్, రత్నం, అంగన్వాడి కార్యకర్తలు వై. మంజుల, రాజమ్మ, సునీత, సుదర్శన్, ఆయా పోలేరమ్మ, బాలింతలు, గర్భవతులు, కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

## నూతన ఖోఖో క్రీడా మైదానం ప్రారంభోత్సవం



**ఇందుకూరుపేట, జులై 25, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం నరసాపురంలోని ఎంవీఆర్ఆర్ ఉన్నత పాఠశాలలో రూ.15వేలతో నూతన ఖోఖో క్రీడా మైదానంను నెల్లూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర నాయక్ ముఖ్య అతిధులుగా విచ్చేసి పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్‌చే రూ.15వేలు వెచ్చించి అందంగా రూపుదిద్దిన ఖోఖో క్రీడా మైదానంను ప్రారంభించారు. 6వ తరగతి విద్యార్థులకు అభినందనలు తెలియజేసి అలాగే విద్యార్థులకు మంచి క్రీడా నైపుణ్యం నేర్పించి వారి భవిష్యత్‌కు బాటలు వేస్తూ వారి నైపుణ్యంను వెలికితీస్తూ సొంత డబ్బులతో క్రీడా ప్రాంగణంను ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐవీఎఫ్ దినోత్సవంపై అవగాహన

– పలు వైద్యశాలలను పరిశీలించిన డీఎంఅండ్‌హెచ్‌ఓవి సుజాత



**నెల్లూరు, జులై 25, ప్రభాతవార్త– వైద్యం :** ప్రపంచ ఐవీఎఫ్(ఇన్–విట్రో ఫెర్టిలైజేషన్/ కృత్రిమ గర్భధారణ) దినోత్స వాన్ని పురస్కరించుకుని నెల్లూరు పట్టణంలోని పలు సరోగసి, ఏఆర్‌టీ క్లినిక్స్(ఐవీఎఫ్‌సెంటర్లు), ఏఆర్‌టి బ్యాంక్లను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ వి.సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు అందిస్తున్న పలు సేవలను అడిగి తెలుసుకున్నారు. నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ 1978లో ఇన్‌- విట్రో ఫెర్టిలైజేషన్(ఐవీఎఫ్) ద్వారా గర్భం దాల్చిన మొదటి బిడ్డ లూయిస్ బ్రౌన్ జననాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జులై 25న ప్రపంచ ఐవీఎఫ్(ఇన్ వెట్రో ఫెర్టిలైజేషన్) దినోత్స వాన్ని జరుపుకొంటున్నామని తెలియజేశారు. పునరుత్పత్తి వైద్యంలో పురోగతిని గుర్తించడానికి, ప్రపంచ వ్యాప్తంగా కుటుంబాలపై వంధత్వం, ఐవీఎఫ్ ప్రభావం గురించి అవగాహన పెంచడానికి ఈ రోజు ప్రాముఖ్యత కలిగిన రోజని తెలిపారు. ఐవీఎఫ్ విధానాలలో పిండ శాస్త్రవేత్తల దినోత్స వంతో సమానంగా ఉంటుందని, ప్రయోగశాలలో ఫలదీకరణం లేదా శరీరానికి వెలుపల ఫలదీకరణం ప్రక్రియను హార్మోన్‌లు సరిగా పని చేయని వారికి ఈ ప్రక్రియ ద్వారా గర్భం దాల్చవచ్చని తెలిపారు. దంపతులు రోజు రోజుకి కృత్రిమ గర్భధారణ పై ఆధారపడి గర్భం దాల్చడానికి ఆలస్య వివాహాలు, ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ తీసుకోవడం దైనందిన జీవితంలో కనీస శారీరక శ్రమ లేకపోవడం, హార్మోన్ల అసమతుల్య, మేనరిక వివాహాలు ప్రధాన కారణాలుగా ఉన్నాయని తెలియజేశారు.

# డ్వామా సిబ్బంది విధులకు గైర హాజరైన వారిపై శాఖా పరమైన చర్యలకు తీసుకోవాలి

– నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ కొప్పల రఘు



**నెల్లూరు కలెక్టరేట్, జులై 25, ప్రభాతవార్త :** జిల్లా నీటి యాజమాన్య సంస్థ సిబ్బంది విధులకు గై హాజరైన వారిపై శాఖా పరమైన చర్యలకు తీసుకోవాలి అంటూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్‌కు నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. నెల్లూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పరిధిలో ఇప్పటికే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను జిల్లా వ్యాప్తంగా చేపట్టడంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కొంత మంది అధికార, సిబ్బంది పని తీరుపై తీవ్రమైన వ్యతిరేకత జిల్లా ప్రజలలో నెలకొని ఉందని ఈ నేపథ్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉద్యోగాలు చేస్తున్న అధికారులు, సిబ్బంది కలిసి వారి యొక్క ఉద్యోగ హక్కుల కోసం ఉపాధి హామీ ఉద్యోగుల సమైక్య (జేఏసీ) కమిటీని జిల్లాలో ఏర్పాటు చేసుకున్న ఈ యొక్క కమిటీ ప్రభుత్వ నిబంధనలకు పూర్తి వ్యతిరేకం అంటూ సదరు "ఉపాధి హామీ ఉద్యోగుల సమైక్య" (జేఏసీ) జిల్లా కమిటీని ఏర్పాటు చేసి ఈ కమిటీ జిల్లా అధ్యక్షులుగా సహాయ పథక సంచాలకులు, మోడి శంకర్ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణారావు, జిల్లా కోశాధికారులు అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ జి. జ్ఞాన ప్రకాష్ రావు, ఎస్.కే చాంద్ బాషా (సీ.వో) మరియు కొంతమంది సిబ్బంది, అధికారులతో కలిసి మోడి శంకర్ నారాయణ అధ్యక్షతలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిరసనలు, పత్రికా ప్రకటనలు మరియు ప్రజలపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ వారందరినీ కూడా విధులకు హాజరు కాకుండా జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు జిల్లా డ్వామా కార్యాలయం చుట్టూ తిప్పుతూ అమాయక సిబ్బంది నుంచి జేఏసీ యూనియన్ పేరుతో లక్షల రూపాయలు చందాలు వసూలు చేస్తున్న ఆరోపణలు ఉన్నాయని సిబ్బందిపై తగుశాఖపరమైన ఎంక్వయిరీ వేసి చర్యలు తీసుకోవాలని నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ కొప్పాల కోరారు. ఈ కార్యక్రమానికి వారి వెంట కమిటీ కార్యవర్గ సభ్యులు శేషం సుదర్శన్, పి చిన్న అంజిల్ పాల్గొన్నారు.

# రైతులపై జనసేన గ్రామ నాయకుడి దాడి



**అనుమసముద్రంపేట, జులై25,ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలం పెద్దబ్బీపురంలో ఆ గ్రామ జనసేన నాయకుడు ఊస వెంకట్రావ్ అదే గ్రామానికి చెందిన ఊస అనసూయమ్మ, ఊస సాయినాథ్ అనే రైతులపై దాడి చేశాడు. బాధితులు ,పోలీసుల వివరాల మేరకు పెద్దబ్బీపురం గ్రామంలో అనసూయమ్మ, వెంకట్రావుల మధ్య గొడవ జరిగింది. శుక్రవారం అనసూయమ్మ పొలంలో నుండి వెంకట్రావు జెసిబితో దారి చేస్తుండగా ప్రశ్నించిన అనసూయమ్మ, సాయినాథ్‌లను వెంకట్రావు మరో నలుగురు ఊస వెంకటేశ్వర్లు, ఊస వెంకటస్వామి, ఊస మోహన్, ఆలూరు వెంకటేశ్వర్లు కర్రలతో తమ పై దాడి చేసి గాయపరిచారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎ.సైదులు కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలిపారు. దాడిచేసిన 5మందిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. జనసేన పార్టీ అండతో గ్రామంలో తరచూ గొడవలు చేస్తుంటాడని తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ గ్రామస్తులను భయభ్రాంతులను చేస్తుంటాడని బాధితులు అనసూయమ్మ, సాయినాథ్‌లు తెలిపారు.

# రెడ్‌బుక్ రాజ్యాంగం తప్ప అభివృద్ధి, సంక్షేమమే లేదు

– వైఎస్ఆర్‌సిపి నాయకులు



**ఆత్మకూరు, జులై25,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయినా ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కాలేదని రెడ్‌బుక్ రాజ్యాంగం మాత్రమే రాష్ట్రంలో కనిపిస్తుందని వైఎస్ఆ ర్‌సిపి నాయకులు పేర్కొన్నారు. వైఎస్ ఆర్‌సిపి అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్‌రఎడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రఎడ్డి సూచనలతో రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో క్యూ ఆర్ కోడ్ ఆవ్కరణ పట్టణంలోని మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో శుక్రవారం ఆత్మకూరు రూరల్ మండల నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు చంద్రబాబు 143 హామీలను ప్రజలపై గుప్పించారని, గతంలో బాబు గురించి తెలిసినా మారానని చెప్పి ఆయన మాటలను విశ్వసించి గత ఏడాది అధికారం అప్పగించారన్నారు. అయితే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా సూపర్‌సిక్స్ హామీలన్ని అమలు చేశామని ఆ పార్టీ నాయకులు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొందరి ముఖ్యమంత్రుల పాలనను గుర్తుకు వస్తే చేసిన మంచి పనులు ప్రజల్లో నేటికీ స్థిరంగా నిలిచిపోయాయని అవే గుర్తుకు వస్తున్నాయన్నారు. అయితే చంద్రబాబు పాలనను గుర్తు చేసుకుంటే అబద్దాలు, మోసపూరిత మాటలు చెప్పడం , అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం లాంటివే గుర్తుకు వస్తున్నాయన్నారు. గత జగనన్న పాలనలో విజయవంతంగా అమలైన పథకాల పేర్లు మార్చి తానూ అమలు చేస్తానని చెప్పుకున్న చంద్రబాబు ఆ పథకాలకు మంగళం పాడారన్నారు. మరో వైపు టిడిపి సీనియర్ నాయకులు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాల్సిందేనని చెప్పడం చూస్తే ప్రజలు వారి హామీల అమలు తీరుపై మండిపడుతున్నారన్నారు. ఈనెల 28న మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరగనుందన్నారు. ఈకార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, రూరల్ మండల పార్టీ నాయకులు సానా వేణుగోపాల్‌రెడ్డి, గడ్డం శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు బి.వెంకటేశ్వర్లు, ఎం.సతీష్, కోనేపల్లి సుబ్బారెడ్డి, గిరినాయుడు, దాడి శ్రీనివాసులునాయుడు , హజరత్‌నాయుడు, తోడేటి అశోక్, పూర్ణచంద్రరావ్, మస్తానయ్య, మాధవ, బుజ్జయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ గురప్ప స్వామి వారి వార్షికోత్సవ వేడుకలు



**వింజమూరు, జులై 25, ప్రభాతవార్త :** వింజమూరు నడుమూరు నందు వేంచేసి ఉన్న శ్రీ గురప్ప స్వామి నాగవరపు అమ్మ అంకాలమ్మ అమ్మవార్ల వార్షికోత్సవ వేడుకలు గడేసిన గురవారెడ్డి, గురప్ప స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు పి.శివశంకర శర్మ ఈ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి అమ్మ వార్లకు ప్రత్యేకంగా అభిషేక కార్యక్రమాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. స్వామివారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా సుగంధ పుష్పపరిమళ మాలలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి కాయ కర్పూరం చెల్లించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి స్వామివారి కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు.

# బ్లాక్ డేని తలపిస్తున్న రాష్ట్రం ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

– వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, మాజీమంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



**నెల్లూరు రూరల్, జులై 25, ప్రభాతవార్త :** వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జెడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నియోజకవర్గ సమన్వయకర్తలు, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, ఆనం విజయకుమార్ రెడ్డి రామిరెడ్డి, ప్రతాప్ కుమార్ రెడ్డి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, మేరిగ మురళీధర్, కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితమ్మతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్సిపి నాయకులు పై కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులు చూస్తే రాష్ట్రంలోనే కాదు జిల్లాలో కూడా బ్లాక్ డే పరిస్థితులు తలపిస్తున్నాయి. జిల్లాలో ఈ విధమైన దుష్ట సంస్కృతి ఎన్నడూ చూడలేదు. ఈ కేసుల పరంపర చూస్తే కాకాణి గోవర్ధన్ రెడ్డితో ప్రారంభమై ఎందరో వైఎస్ఆర్సిపి నేతలపై ఈ అక్రమ కేసులు నమోదవుతున్నా యన్నారు. ఇలా వైఎస్ఆర్సిపి నేతలు ఒక్కొక్కరిపై పదుల సంఖ్యలో అక్రమ కేసులు పెడుతూ.. పిటి వారెంట్లు జారీ చేస్తూ వారికి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను కప్పిపుచ్చుకునేందుకే వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై కూటమి నేతలు విమర్శలు చేస్తే ఆ విమర్శలకు ప్రసన్న కుమార్ రెడ్డి ప్రతి విమర్శలు చేస్తే ఏవేవో మాట్లాడారని ఆయనపై కేసులు నమోదు చేశారని అన్నారు. నెల్లూరు జిల్లాలో పార్టీలకతీతంగా నాయకులు కలిసి మెలిసి ఉండేవారని అన్నారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో వాతావరణం చూస్తుంటే అందుకు భిన్నంగా పరిస్థితులు మారాయి అన్నారు. మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసు నమోదు చేసి జైల్లో నిర్బంధించిన తీరు చూస్తుంటే కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు అర్థమవుతున్నాయన్నారు. అక్రమ కేసులే ధ్యేయంగా మరో మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కి కూడా నోటీసులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ పథకరచనలో భాగమేనన్నారు. ఇవన్నీ చూస్తుంటే కూటమి ప్రభుత్వం దుష్ట సంస్క ృతికి తెరతీసిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, మరచి, కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపిందన్నారు.

# రెవెన్యూ సమస్యలపై దృష్టి పెట్టిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జులై 25, ప్రభాతవార్త :** గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి 9 రోజులపాటు ఏకధాటిగా నెల్లూరు రూరల్‌లో 18 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకులు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి లోని సౌత్ మోపూర్ గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ కూడా రెవిన్యూ సమస్యలతో ప్రజలకు ఇబ్బంది పడకూడదని దానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని మీ సమస్యలు తీర్చుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, కో క్లస్టర్ ఇంచార్జ్ రాపూరు శేఖర్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ అల్లాబక్షు, నీటి సంఘం అధ్యక్షుడు తుళ్లూరు రామయ్య, టిడిపి నాయకులు భాస్కర్, అన్నం సుధాకర్ గౌడ్, చీమల సుధాకర్, పెళ్లూరు రవీంద్ర, ఆరెడ్డుల మణి, ఉంటా శివయ్య, నరసయ్య, పెంచలయ్య, గుంజి రవి, బండ్ల గోపాలయ్య, ఉబ్బల పెంచలయ్య, గిరి, విజయ భరత్, ఎనికల సుధాకర్, ప్రభాకర్, బండి శీనయ్య, అంకయ్య, లీల ప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, రాజేష్, హర్ష, సునీల్, బిజెపి నాయకులు సురేష్, డిప్యూటీ తాసిల్దార్ నాసర్, మండల సర్వేయర్ రామ్ కుమార్, రిసర్వే డి.టి. మాధవి, వీఆర్వో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నల్లపరెడ్డి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి



**కోవూరు, జులై 25, ప్రభాతవార్త :** ఇటీవల మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి పై తెలుగుదేశం పార్టీ గూండాలు దాడి చేసిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరు లోని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి చేరుకొని వారిని వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి వారి సంఘీభావాలు తెలియజేశారు.

# రేషన్ డీలర్లు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

**బిట్రగుంట జులై 25 ప్రభాతవార్త:** మండలంలోని రేషన్ డీలర్లు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని తాసిల్దార్ ఎస్ శ్రీనివాసులు రెడ్డి ఆదేశం చారి మండల తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ డీలర్లు తప్పక సమయపాలన పాటించాలని వికలాంగులు వృద్ధులకు 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఇంటి వద్దకే అందించాలని సూచించారు. ప్రతినెలా పంపిణికి ముందే ఈపాస్, కాట పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో సరిచేసుకోవాలన్నారు. డీలర్లకు పంపిణి సమయంలో అత్యవసరమైతే తహసీల్దార్ కార్యాలయం కు సమాచారం అందించిపర్మిషన్ తీసుకోని వెళ్ళన్నారు. సమావేశం లో డిప్యూటీ తహసీల్దార్ భరత్ కుమార్, డీలర్ల సన్ఘ్రం నేతలు జనపాల సురేష్ రెడ్డి, సిహెచ్. శీనయ్య, అమిరిశెట్టి పార్ధసారధి, డీలర్లు పాల్గొన్నారు.

# ఈ అవినీతి పంచాయతీ కార్యదర్శి పైన కాపాడుతూ బోగోలు పంచాయతీ పరువు చర్యలు ఏవి?

**బిట్రగుంట జులై 25 ప్రభాతవార్త:** బోగోలు పంచాయతీ కార్యదర్శి జహీర్ అవినీతి పైన మండల అధికార పార్టీ నేతలు ఎందుకు స్పందించటం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు విమర్శించారు. ఒక వైపు విచారణ జరిగి నివేదిక తయారు చేస్తున్నా ఇంటిపన్ను వసూలులో చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఈ అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శి పైన చర్యలు తీసుకుపోగా కాపాడుతూ సోషల్ మీడియా లోను, పత్రికలలోనూ పంచాయతీ పరువు పోగొడుతున్నారని దుయ్యాపట్టారు. ఇకనైనా కావలి శాసన సభ్యులు ఈ పరిణామాలపైన దృష్టి పెట్టాలని డిమాండ్ చేసారు.

# ఇందిరాకాలనీలో మౌలిక వసతులు కల్పించండి



**బిట్రగుంట జులై 25 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరా కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీ వాసులు కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎటువంటి అభివృద్ధి జరగడం లేదని, . ఇప్పటివరకు పలువురు శాసన సభ్యులు ఎన్నికల సమయం లో కాలనీ కి వచ్చినప్పుడు మౌలిక సదుపాయాలు పైన హామీ ఇచ్చారని కాని ఆచరణలో అమలు చేయలేదన్నారు. విశ్వనాథ రావుపేట పంచాయతీ పరిధి. లో ఉన్న రామ స్వామిపాలెం, కొ త్తూరు, విశ్వనాథరావుపేట, గిరిజనకాలనీ అంతా ఎంతో కొంతవరకు అభివృద్ధి జరుగుతుందిఅని ఇందిరా కాలనీ అభివృద్ధి జరగడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పంచాయతీలో ఉన్న ఇందిరా కాలనీకి తాగునీటి పైప్ లైన్ ,డ్రైనేజ్ కాలవ, సిమెంట్ రోడ్డు లేదా గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చెయ్యాలని వారు కోరుతున్నారు.



# టైలరింగ్ ద్వారా ఉపాధి పొందవచ్చు



**కోవూరు జులై25 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి సూచించారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని సచివాలయంలో జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు క్రమం తప్పకుండా ఈ కుట్టు శిక్షణకు వచ్చి దిగ్విజయంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టుమిషన్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10వ తేది ఈ శిక్షణా కార్యక్రమం పూర్తవుతుందని, రెండవ బ్యాచ్ కూడా శిక్షణకు సిద్ధం కావాలన్నారు.

# బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జులై25 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సంఘమిత్ర కార్యాలయంలో శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ మధురిమ .. ఏపీఎం సుబ్బరాజు, సీసీలతో బ్యాంకు రుణాల విషయమై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పొదుపు గ్రూపులకు 2 కోట్లు వరకు రుణాలు ఇచ్చేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని, అర్హత కలిగిన గ్రూపులను బ్యాంకుకు పంపాలన్నారు. అదేవిధంగా ముద్ర రుణాలకు సంబంధించి అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకుంటే అటువంటి వారికి కూడా బ్యాంక్ ద్వారా రుణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సతీష్, సీసీలు రాజశేఖర్, సునీల్ , రాము, శోభ, తదితరులు ఉన్నారు.

# రోడ్డు నష్ట పరిహారం చెల్లించలేదంటు ఆందోళన



**సీతారామపురం జులై 25 ప్రభాతవార్త :** నష్ట పరిహారం చెల్లించకుండానే దౌర్జన్యంగా రోడ్డు వేశారని గుండుపల్లి గ్రామానికి చెందిన బాధితుడు మామిడి బాస్కర్ వాపోయారు.వారు శుక్రవారం జాతీయ రహదారి నిర్మాణ పనుల వద్ద కుటుంబసభ్యులతో కలిసి నిరసన తెలిపారు. సర్వే నెంబర్ 93లో 3 తనకు 64 సెంట్లు వారసత్వ భూమి ఉండగా అందులో 50 సెంట్లు హైవే రోడ్డు నిర్మాణానికి పోతుందని అన్నారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరితో అందరితోపాటు తాను నష్ట పరిహారం దక్కించుకోవడంతో వెనుక బడిపోయానని అన్నారు. పరిహారం అందివ్వకుండానే పోలీసు బలగాలను దింపి నేషనల్ హైవే పనులను చేపట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై తహసిల్దారు కాంట్రాక్టర్లను వివరణ కోరగా హైవే రోడ్డుకు పోయిన భూమికి సంబందించిన నష్టపరిహార అందరితోపాటు అతనికి కూడా చెల్లించేలాగే చర్యలు చేపట్టామని ఈ లోగా అతని దాయాదులు ఆక్షేపణలు తెలిపి కోర్టు ఆశ్రయించడంతో నష్ట పరిహారం చెల్లించేందుకు అంతరాయం ఏర్పడిందని అన్నారు.అందుకు బాధితుడు ఎటువంటి ఆధారాలు లేకున్నా గాని కావాలని దాయాదులు బాగం ఉందని అనడడంతో పరిహారం కోసం కోర్టును ఆశ్రయించామని తెలిపారు.

# కమ్యూనిస్టు యోజనకు ఘన నివాళులు




**కోవూరు జులై25 ప్రభాతవార్త :** కోవూరు పట్టణంలోని సీతాపోలయ్య భవనంలో శుక్రవారం కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందం చిత్ర పటానికి సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 ఏళ్ల వయస్సులోనే ఆయన ఉద్యమాలకు ఆకర్షితులై మరణించేంతవరకు ప్రజా సమస్యలపై పోరాటాలకు ఊపిరి పోశారన్నారు. ఏడు దఫాలు అసెంబ్లీకి ఎన్నికై కేరళ ముఖ్యమంత్రిగా నిస్వార్థంగా సేవలు అందించారన్నారు. ఆరు దశాబ్దాలుగా పార్టీలో బ్యూరో సభ్యుడు నుంచి రాష్ట్ర శాఖ కార్యదర్శిగా బాధ్యతగా విధులు నిర్వహించారన్నారు. అప్పట్లో జైలు జీవితం కూడా ఆయన గడిపారన్నారు. సీపీఎం ప్రముఖులు పుచ్చలపల్లి సుందరయ్య, మాజీ ముఖ్యమంత్రి జ్యోతి బాసు, సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారామ ఏచూరి, హరికృష్ణ సింగ్, నంబూద్రి పార్గ్‌తో వంటి నేతలతో కలిసి ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. అటువంటి మహనీయుని ఆశయాలను కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు జి. శేషయ్య, బుజ్జయ్య, సుబ్బారావు, ఆఫ్రోజ్, పెద్దన్న, మల్లికార్జున్‌రెడ్డి, సురేష్, శివ, గోవర్ధన్, హరి తదితరులు ఉన్నారు.

# ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి



**కోవూరు జులై 25 ప్రభాతవార్త :** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఉచితంగా నమోదు చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అనిల్‌కుమార్ తెలిపారు. కోవూరు లోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవా రం ఆయన ఈ-శ్రమ్‌కు సంబం ధించి ఎంపీడీవో శ్రీహరిరెడ్డితో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలందరినీ ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న ప్రతి కార్మికునికి 12 అంకెలు గల గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్డు ఉంటేనే అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. ముఖ్యంగా ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న ప్రతి కార్మికునికి ఒక సంవత్స రం పాటు ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన కింద 2 లక్షల వరకు ప్రమాదంలో మరణించినా అంగవైకల్యం సంబవించినా బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో చేరేందుకు 16 సంవత్సరాల నుంచి 59 సంవత్స రాల లోపు వారు మాత్రమే అర్హులన్నారు. నమోదు చేసుకునేందుకు ఈకేవైసీ కలిగిన ఆధార్, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా అవసరమన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లో గానీ, కామన్ సర్వీస్ సెంటర్‌లో గానీ, పోస్టాఫీసులో గానీ నమోదు చేసుకోవచ్చన్నారు. నమోదుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సి న అవసరం లేదన్నారు.

